కాంగ్రెస్ విధానాలను ఎండగట్టాలి

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి ■ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

వర్ధన్నపేట, మే 1: ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ విధానాలను ప్రజల్లో ఎండగట్టాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ వరంగల్ అభ్యర్థి మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎర్రబెల్లి మాట్లాడారు. గత శాసనసభ ఎన్నికల్లో ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వడంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. నాలుగు నెలలు గడుస్తున్నా హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు, రైతులు కాంగ్రెస్‌పై మండిపడుతున్నారని తెలిపారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశాల్లో ఎంపీపీ అప్పారావు, జడ్పీటీసీ ఎం భిక్షపతి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

ఓటు హక్కు వినియోగ చైతన్య రథం ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, మే 1: పబ్లిక్ గార్డెన్‌లో జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీనివాసరావు 'ఓటు హక్కు వినియోగ చైతన్య రథం' ప్రారంభించి ఓటర్ అవేర్‌నెస్ కరపత్రాలను ఆవిష్కరించారు. గాంధీ చారిటబుల్ ట్రస్ట్ వరంగల్, హనుమకొండ జిల్లాల కోఆర్డినేటర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదైన పట్టణాల్లో ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నగరంలో ఒకటో తేదీ నుంచి పదో తేదీ వరకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి టీ యుగేంధర్, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు మురళీమోహన్, అగ్రణ్య, సుధీర్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు నన్నెసాహబ్, సురేందర్, కొండ యాదగిరి, గడ్డం ప్రసాద్, కాంతారావు, గోపి, నజీర్, వేణుగోపాల్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగుల ఆత్మహత్య

ఖిలావరంగల్, మే 1: ఇద్దరు ప్రైవేట్ ఉద్యోగులు బుధవారం వేర్వేరు ప్రాంతాల్లో ఆత్మహత్య చేసుకున్నారు. రైలు కిందపడి ఓ ప్రైవేటు ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్-కాజీపేట రైల్వేస్టేషన్ల మధ్య జరిగింది. వరంగల్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాకకు చెందిన కొంగరన తేజేశ్వర్(27) ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. అతడు కులాంతర వివాహం చేసుకున్నాడు. తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన అతడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే, ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్న శంభునిపేటకు చెందిన ఎండీ అష్రఫ్ ఆర్థిక ఇబ్బందులతో ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ మల్లయ్య తెలిపారు.

ప్రైవేటు క్లినిక్ సీజ్

వర్ధన్నపేట, మే 1: వైద్యం వికటించి ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో ప్రైవేటు క్లినిక్‌ను వరంగల్ డిప్యూటీ డీఎంహెచ్‌వో గోపాల్‌రావు బుధవారం సీజ్ చేశారు. పట్టణానికి చెందిన కత్తి నవీన్(28)కు ఫిరంగిగడ్డలోని ప్రైవేటు క్లినిక్ డాక్టర్ వైద్యం చేయడంతో వికటించి ఇటీవల మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా క్లినిక్‌ను సీజ్ చేశారు. చట్టవిరుద్ధంగా గ్రామాల్లో క్లినిక్‌లను నడుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డాక్టర్ గోపాల్‌రావు హెచ్చరించారు.

PUBLIC NOTICE

This is to inform with regard to paper publication dated: 24-03-2024 i.e. our clients i. Madarapu Phanindra, S/o Venu Madhav, ii) Madarapu Hardhik, S/o Venu Madhav minors being represented by their natural mother and guardian Madarapu Sunitha, W/o Venu Madhav had issued the notice through paper publication with regard to sale transactions by relative Bhupathi Rajashekaraiah by depriving minors rights over the Agricultural land in Sy.No.379/1 to an extent Ac.0.13gts, Sy.No.379/2 to an extent of Ac.1-00gts, in Sy.No.380/2 to an extent of Ac.1-05gts, in Sy.No.381/B to an extent of Ac.0.13gts, in Sy.No. 380/1/1 to an extent of Ac.0.03gts total to an extent of Ac. 2-34gts situated at Dharmaram Village, Geesugonda Mandal, Warangal Dist. is resolved before the village elders and caste elders. As per the elders decision Bhupathi Rajashekaraiah settled the claim of our clients as such our clients are withdrawing notice, dt: 24-03-2024 through this 2nd Paper publication unconditionally.

Therefore Bhupathi Rajashekariah is at liberty to alienate the above properties according to his wish.

Hence the withdrawing notice

Dt: 24-03-2024

Sd/- **Dr. V. YAGNESHWAR, E. MALLAIAH, M. SUNEEL KUMAR**
Advocates - H.No.2-4-557, Annapurna Nilayam, Ramnagar, Hanumakonda.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

CHANGE OF NAME

★ I, the undersigned KUNDURU VISHNU REDDY (New Name), previously called KUNDURU VISHNU (Old Name), and R/o H.No. 1-8-501, Near Ekashila Park, Balasamudram, Hanumakonda District - 506 001 T.S., India, and solemnly declare.
NTW-000

బిజినెస్ ఆఫర్

★ రూ. 1 లక్ష నుండి 3 లక్షలు వరకు పెట్టుబడి పెట్టువారు సంప్రదించండి. మాది వెజ్, నాన్ వెజ్ వ్యాపారం. వరంగల్, హన్మకొండ, భూజీపేట, స్టే. ఘన్‌పూర్‌లో షాప్స్ ఏర్పాటు కొరకు ఇన్వెస్టర్లు లేదా పార్ట్‌నర్స్ సంప్ర: సెల్: 8143909459.
NTW-000

WANTED TEACHERS

★ Wanted Teachers To teach all subjects from Nursery to 10th class freshers can also apply. Contact: KIWI PUBLIC SCHOOL Kareemabad Warangal. Cell: 9849795066
NTW-000

WANTED

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16k to 18k, ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640258899, 9640468899
NT-311845

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

వరంగల్ : ఈవీఎంలను పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రావీణ్య, కమిషనర్

హనుమకొండ : మాట్లాడుతున్న హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

ఎన్నికల్లో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్, మే 1 : ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. బుధవారం ఎల్‌బీ కళాశాలలో పీవో, ఏపీవోలకు ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పీవోలు బ్యాలెట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్‌ల అమరికపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తామని చెప్పారు. నర్సంపేట నియోజకర్గానికి చెందిన అధికారులకు బిట్స్ కళాశాల, వర్ధన్నపేట నియోజకవర్గ అధికారులకు బొల్లికుంటలోని వాగ్దేవి కళాశాలలో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ.. చాలెంజ్ ఓటు, టెండర్ ఓటు టెస్ట్‌పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సిబ్బంది 12/2 ఫారంను హెల్ప్ డెస్క్‌లో అందజేయాలన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారి బాల కృష్ణ, తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, డీఎల్ఎంటీలు సందీప్ కుమార్, కనుకయ్య, నాగరాజు పాల్గొన్నారు.

పీవో, ఏపీవో, ఓపీవోలు అప్రమత్తంగా ఉండాలి

హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ : ఎన్నికల విధుల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం కిషన్‌పురలోని చైతన్య డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో రెండో విడత శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరంగల్ పార్లమెంట్ స్థానానికి మూడు బ్యాలెట్ యూనిట్లు ఉంటాయన్నారు. డీఈవో అబ్దుల్ హై, తహసీల్దార్ విజయ్ కుమార్ ఉన్నారు.

ఈవీఎంల మొదటి దశ తనిఖీ..

హనుమకొండ జిల్లాకు కేటాయించిన ఈవీఎం బ్యాలెట్ యూనిట్లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్ను మాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్న వెయ్యి బ్యాలెట్ యూనిట్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మొదటి దశ తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో సత్యనారాయణ, ఎలక్షన్ డీటీ శ్యామ్‌కుమార్ పాల్గొన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వికాస్‌రాజ్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు పాల్గొన్నారు.

రోడ్‌షోకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నర్సంపేట రూరల్/చెన్నారావుపేట, మే 1: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బుధవారం మహబూబాబాద్‌లో నిర్వహించిన రోడ్‌షో మండలంలోని 27 గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గ్రామాల్లో పార్టీ జెండాలతో ర్యాలీలు నిర్వహించి అనంతరం వాహనాల్లో తరలివెళ్లారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, ఎంపీపీ మోతె కళావతి, జడ్పీటీసీ కోమండ్ల జయ, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవన్న, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు. అంతే కాకుండా మానుకోట రోడ్‌షోకు చెన్నారావుపేట మండలవ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పిలుపు మేరకు భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల ఇన్‌చార్జి బాల్నె వెంకన్న, యూత్ అధ్యక్షుడు కృష్ణచైతన్య, నాయకులు బుర్రి తిరుపతి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు రఫీ, బోడ బద్ధూనాయక్, తూటి శ్రీనివాస్, సాంబయ్య పాల్గొన్నారు.

ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌లో వంగర వాసి మృతి

భీమదేవరపల్లి, మే 1 : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్-కాంకేర్ జిల్లా సరిహద్దు అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మండలంలోని వంగర గ్రామానికి చెందిన కాశవేని రవి అలియాస్ వినయ్ అలియాస్ అశోక్ మృతి చెందాడు. గ్రామస్తుల కథనం ప్రకారం.. రవి తండ్రి రాజయ్య బెల్లంపల్లిలో సింగరేణి ఉద్యోగం చేసేవాడు. రాజయ్యకు వెంకటి, తిరుపతి, రవి ముగ్గురు కుమారులున్నారు. రవి టెన్త్‌లో ఫెయిల్ కావడంతో అతడి పెద్దన్నయ్య వెంకటి ఆవేశంలో చేయిచేసుకున్నాడు. దీంతో మనస్తాపం చెందిన రవి ఇంట్లోనుంచి వెళ్లిపోయి మావోయిస్టుల్లో చేరాడు. ఎన్‌కౌంటర్‌లో రవి మరణించాడని బెల్లంపల్లి పోలీసులు వెంకటికి బుధవారం సమాచారం అందించారు. రవి మృతదేహాన్ని తీసుకురావడానికి వెంకటి స్నేహితులతో ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లారు.

రూ. 3.41 లక్షల నగదు పట్టివేత

కాజీపేట, మే 1 : కాజీపేటలోని డీజిల్ కాలనీ ఎస్ఎస్‌టీ చెక్ పోస్ట్ వద్ద బుధవారం రూ.3,41,860 నగదును పట్టుకున్నారు. సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గీసుకొండ మండలం, ధర్మారం గ్రామానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి లక్కాకుల నరేశ్ నుంచి రూ.2,71,060, కరీమాబాద్ శాంతి నగర్‌కు చెందిన మిట్టపల్లి రాకేశ్ నుంచి రూ.70,800 పట్టుకున్నట్లు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న గండ్ర జ్యోతి

బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం : గండ్ర జ్యోతి

శాయంపేట, మే 1 : బీఆర్ఎస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని వరంగల్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. కొప్పుల గ్రామంలో బుధవారం ఉపాధి హామీ కూలీలతో ఆమె మాట్లాడుతూ.. కేవలం అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు హామీలు ఇచ్చి గద్దెనెక్కారన్నారు. మతతత్వాన్ని ప్రేరేపిస్తూ పబ్బం గడుపుకుంటున్న బీజేపీ ప్రభుత్వం పదేళ్లలో చేసింది ఏమీ లేదన్నారు. విభజన హామీల్లో ఒక్కటీ నెరవేర్చని బీజేపీకి ఓటు అడిగే హక్కు లేదన్నారు. ఎంపీపీ తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు మేకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువకుడి సూసైడ్ నోట్ కలకలం

సుబేదారి, మే 1 : తన చావుకు హసన్‌పర్తి సీఐ, ఎస్సై కారణమని రాసిన యువకుడి సూసైడ్ నోట్ కలకలం సృష్టించింది. మంగళవారం అతడి భార్య సీపీకి ఫిర్యాదు చేసింది. యువకుడి భార్య శ్యామల కథనం ప్రకారం.. తన స్వగ్రామం వంగపహాడ్‌కు చెందిన ముస్కు వీరేశం అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వకపోవడంతో తన భర్త ప్రశాంత్ అడిగాడు. వీరేశం చంపుతానని బెదిరించడంతో తన భర్త డయల్ 100కు కాల్ చేశాడు. సాయం చేస్తానని హసన్‌పర్తి సీఐ తన భర్తను పిలిపించి చిత్రహింసలకు గురిచేయడంతో సూసైడ్ నోట్ రాసి ఇంటి నుంచి రాత్రి వెళ్లిపోయాడు. తన భర్తకు ఏమైనా జరిగితే ఆ సీఐ, ఎస్సై బాధ్యత వహించాలని శ్యామల ఫిర్యాదులో పేర్కొంది.

8న వరంగల్‌లో మోదీ బహిరంగ సభ

వరంగల్, మే 1 : పీఎం నరేంద్ర మోదీ పర్యటన ఖరారైంది. ఈ నెల 8న వరంగల్ పార్లమెంట్ పరిధిలో నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొననున్నారు. మోదీ పర్యటన ఖరారైన నేపథ్యంలో మడికొండలో బహిరంగ సభ నిర్వహించేందుకు బీజేపీ జిల్లా నాయకత్వం ఏర్పాట్లు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి శ్రీనివాస్ సరెండర్

వరంగల్, మే 1 : వైద్య ఆరోగ్య శాఖ జిల్లా కార్యాలయంలో హెల్త్ సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న జిలుకర శ్రీనివాస్‌ను సరెండర్ చేశారు. పలువురికి ఉద్యోగాలు ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేసిన ఆరోపణల నేపథ్యంలో డీఎంహెచ్‌వో సాంబశివరావు ఉత్తర్వులు జారీ చేశారు. నగరంలోని దేశాయిపేటకు చెందిన వ్యక్తితో పాటు మరో నలుగురు వ్యక్తులు జిలుకర శ్రీనివాస్‌పై డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేయడంతో ఆయన విచారణ జరిపి చర్యలు తీసుకున్నారు. పలు సార్లు మెమోలు జారీ చేసినా శ్రీనివాస్ సమాధానం ఇవ్వకపోవడంతో ఆయనను ప్రజా వైద్య, కుటుంబ సంక్షేమ శాఖకు సరెండర్ చేశారు.

ఉద్యోగాల పేరుతో మోసం చేసిన నిందితుడి అరెస్టు

సుబేదారి, మే 1 : గ్రూప్-1 ఉద్యోగాలు ఇప్పిస్తామని పలువురు నుంచి డబ్బుల వసూళ్లకు పాల్పడిన నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. సీఐ సత్యనారాయణరెడ్డి కథనం ప్రకారం.. హైదరాబాద్ గచ్చిబౌలికి చెందిన పలెపోగు బుచ్చయ్య ట్యూషన్ సెంటర్ పెట్టి పలువురిని పరిచయం చేసుకొని తెలుగు రాష్ట్రాల్లో గ్రూప్-1 ఉద్యోగాలు పెట్టిస్తానని నమ్మబలికాడు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి కార్యాలయాల్లో తనకు పరిచయాలు ఉన్నాయని చెప్పి హైదరాబాద్ ఎల్‌బీనగర్‌కు చెందిన గూడూరు పవన్‌కుమార్ కలిసి చాలామంది నుంచి రూ.5కోట్లు వసూలు చేశారు. ఈ డబ్బులతో బుచ్చయ్య కుటుంబ సభ్యుల పేరుపై ఖమ్మంలో ఇంటి స్థలాలు కొనుగోలు చేశాడని సీఐ తెలిపారు. బాధితుల ఫిర్యాదుతో విచారణ చేపట్టి నిందితుడు బుచ్చయ్యను అరెస్టు చేసినట్లు చెప్పారు.

ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలి : చల్లా

గీసుగొండ, మే 1 : లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పలు గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు ఇప్పటికి రైతు బంధు రాలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో గృహలక్ష్మి పథకంలో ఇండ్ల మంజూరైన వారందరికీ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జడ్పీటీసీ ధర్మారావు, మండలాధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, నాయకులు లింగారెడ్డి, నాగేశ్వర్‌రావు, బాలరాజు, వీరన్న, అఖిల్‌నాయక్, రమేశ్, మోతీలాల్, ప్రకాశ్, రఘు, జైపాల్‌రెడ్డి, అనిల్, చిన్న, సుధాకర్ పాల్గొన్నారు.

'మితిమీరుతున్న లారీ యజమానుల ఆగడాలు'

ఖిలావరంగల్, మే 1: ఎరువులు రవాణా చేసే లారీ యజమానుల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఫర్టిలైజర్స్ కాంట్రాక్టర్లు వై శ్రీధర్‌రెడ్డి, ఎండీ నజీర్, జీ మధు, జే మనోహర్‌బాబు బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. లోకల్ లారీలకు లోడింగ్ ఇవ్వాలని ఎక్కడా బైలా లేదని, అయినా 40 ఏళ్లుగా సొంత లారీలతోపాటు లోకల్ లారీలకు లోడింగ్‌కు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. వరంగల్ రైల్వే గూడ్స్ షెడ్‌లో కాంట్రాక్టు ద్వారా 300 కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నామని తెలిపారు. కానీ, ది ఓరుగల్లు లారీ ఓనర్స్ అసోసియేషన్ బాధ్యులు ఎండీ ఫిరోజ్ అలీ, ఎస్‌కే అజమత్ లారీ ఓనర్లను తప్పుదారి పట్టిస్తూ ఆందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు. గతంలో 12.5 శాతం లారీ కిరాయి పెంచితే సదరు వ్యక్తులు మాత్రం 10 శాతం ఇచ్చి తమకు మాత్రం రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని విమర్శించారు. ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

లోన్ యాప్‌ల వేధింపులతో యువకుడి ఆత్మహత్య

కరీమాబాద్, మే 1: లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు తాళలేక ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వరంగల్‌లో జరిగింది. మిల్స్‌కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని జన్మభూమి జంక్షన్ ప్రాంతానికి చెందిన కమ్మంపాటి విష్ణువర్ధన్(23) ఓ ప్రైవేట్ కళాశాలలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. అతడు క్రెడిట్ కార్డులు, లోన్ యాప్‌ల ద్వారా రుణం తీసుకున్నాడు. తిరిగి రుణం చెల్లించాలని నిర్వాహకులు వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ క్రమంలో మనస్తాపం చెందిన అతడు బుధవారం ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఐసెట్ ప్రవేశాలకు 7 వరకు గడువు పొడిగింపు

హనుమకొండ చౌరస్తా, మే 1 : ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే ఐసెట్ ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును అభ్యర్థుల విన్నపాల మేరకు ఈ నెల 7 వరకు పొడిగిస్తున్నట్లు ఐసెట్ కన్వీనర్ నరసింహాచారి తెలిపారు. రూ.250 అపరాధ రుసుంతో 17 వరకు, రూ.500 అపరాధ రుసుంతో 27 వరకు పొరపాట్లు సరిదిద్దుకోడానికి 17 నుంచి 20 వరకు గడువు ఉన్నట్లు చెప్పారు.

కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతున్న దాస్యం వినయ్‌భాస్కర్

కార్మికుల పక్షపాతి కేసీఆర్

బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్

హనుమకొండ, మే 1 : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. మే డే సందర్భంగా వరంగల్ ఎంపీ అభ్యర్థి సుధీర్‌కుమార్‌తో కలిసి లష్కర్ బజార్ హమాలీలు, ప్లంబర్ అసోసియేషన్స్‌తో పాటు న్యూశాయంపేట, పెద్దమ్మకుంట కార్మిక భవన్‌లో నిర్వహించిన కార్మిక దినోత్సవానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరంలో కేసీఆర్ కార్మికుల కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి, రూ.2 కోట్లు మంజూరు చేస్తే ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు రాకుండా అడ్డుకుంటున్నదని పేర్కొన్నారు. నిధుల మంజూరుకు కొట్లాడతానని స్పష్టం చేశారు. అనంతరం సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. కార్మికులకు ప్రతి జిల్లాలో భవన నిర్మాణానికి స్థలాలు కేటాయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్, బీజేపీ కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడి వర్గాలకు మేలు చేస్తూ కార్మికుల శ్రమ దోపిడీకి పాల్పడుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో 6వ డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ జనార్దన్ గౌడ్, కార్మిక సంఘాల నాయకులు పుల్లా శ్రీనివాస్, ఎంజాల మల్లేశం, కొమురయ్య, రవి, ఐలయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కేసులు పెట్టడమే కాంగ్రెస్ పాలనా?

■ బీజేపీ గెలిస్తే మైనార్టీలకు ప్రమాదం ■ మాజీ ఎమ్మెల్యే నన్నపునేని

ఖిలావరంగల్, మే 1: ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టడమే కాంగ్రెస్ ప్రజాపాలనా అని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ప్రశ్నించారు. వరంగల్ 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అక్రమ అరెస్టును ఖండిస్తూ బుధవారం శివనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికార పార్టీ నాయకులకు పోలీసులు వంతపాడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదని చెప్పడానికి మరుపల్ల రవి అక్రమ అరెస్టే నిదర్శమన్నారు. కులం పేరుతో దూషించాడని అరవింద్ అనే వ్యక్తి రవిపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పట్టారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పోలీసులు కార్పొరేటర్ రవి సహకారం తీసుకుంటారని, ఇప్పుడు రూలింగ్ గవర్నమెంటు చెప్పినట్లు కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు చేసే ప్రజాప్రతినిధులపై కక్ష కట్టడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకుల వికృత చేష్టలను బయటపెడుతానని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలపై కేసులు పెడిగే అదే స్థాయిలో పార్టీ నేతలు ఉవ్వెత్తున లేస్తారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపిస్తే ముస్లిం, మైనార్టీలకు ప్రమాదం ఉంటుందన్నారు. సెక్యులర్ పార్టీ అయిన బీఆర్ఎస్‌తోనే నిజమైన ప్రజాస్వామ్యం ఉంటుందన్నారు. దళిత కుల పెద్ద రాజన్‌బాబు మాట్లాడుతూ ఓ స్థల వివాదంలో జరిగిన పంచాయితీలో రవి కుల ప్రస్తావన తేలేదన్నారు. సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఎం భాగ్యలక్